బాలల

# చంద్రప్రభ

మాసపత్రిక


ఏప్రియల్ 2017

రూ. 20/-



శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి

అద్భుత సీరియల్ **స్వర్ణసింహాసనం**



# మనశ్శాంతి

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్

రామరాజు, వెంకటేష్ ఏడవ తరగతి చదువుతున్న పిల్లలు ఇద్దరిది మంచి స్నేహం.

ఒకసారి స్కూలు వదలంగానే రామరాజు "వెంకట్ మన ఊరి పొలిమేరలో ఎగ్జిబిషన్ పెట్టారట కొత్త కొత్త వస్తువులు ప్రదర్శనకు పెట్టడమే కాకుండా పిల్లలు ఆడుకోవడానికి ఎన్నో ఉన్నాయట. నోరూరించే తినుబండారాలు కూడా ఉన్నాయట మనం వెళ్దాంరా" అన్నాడు.

"ఇంట్లో చెప్పకుండా ఎక్కడికీ వెళ్ళకూడదు. స్కూలు నుంచి మనం ఇంటికి వెళ్ళకపోతే వాళ్ళు కంగారు పడతారు."

"మా ఇంట్లో చెప్పకపోయినా నాకేం ఫర్వాలేదు, మీ ఇల్లు స్కూలుకి దగ్గరే కాబట్టి వెళ్ళి చెప్పి వెంటనే రా. ఈ వాళ ఎలాగైనా అక్కడికి వెళ్ళి చూడాల్సిందే."

వెంకటేష్ ఇంటికెళ్ళి వాళ్ళ అమ్మకు తాము ఎగ్జిబిషన్‌కు వెళు తున్నట్టుగా చెప్పి రామరాజు దగ్గరకు వచ్చాడు.

ఇద్దరూ ఎగ్జిబిషన్‌కు వెళ్ళారు.

లోపలికి వెళ్ళాక లైట్లతో అలంకరించిన షాపులు, రంగుల రాట్నం, రైలు, మనుషుల్ని వింతగా చూపే అద్దాలు చూసి మురిసిపోయారు. కొంతసేపటి తర్వాత 'టైము చూసి రామరాజు' అయ్యో చాలా ఆలస్యమయిపోయింది. ఎగ్జిబిషన్ చూడ్డంలో మునిగిపోయి సమయం అసలు గమనించనే లేదు. అలా వెళ్ళి ఇలా వస్తామనుకున్నాను. నీలా నేను ఇంట్లో కూడా చెప్పలేదు మ నాన్న కసలే కోపమెక్కువ ఆయనింటికి వచ్చేలోపల వెళ్ళిపోదామనుకున్నాను. ఇవాళ నాపని అయిపోయింది". బెంబేలు పడిపోసాగాడు.

"నువ్వేం భయపడకు మనల్ని తీసుకెళ్ళడానికి మా అమ్మ నాన్నని పంపిస్తానని చెప్పింది. నిన్ను మీ ఇంట్లో దింపి, మ నాన్న గారు చెబుతారులే" అన్నాడు వెంకటేష్.

"నీ మాటల వల్ల ధైర్యం వచ్చింది ఇలాంటి పొరపాటు ఇంకెప్పుడు చేయను. అమ్మనాన్నలకు చెప్పకుండా ఎక్కడకు రాను. నువ్వు చెప్పిరావడం వల్ల బాగా ఎంజాయ్ చేశావు. కానీ నా మనసులో మా నాన్నకి సంబంధించిన భయం ఉండడం వల్ల సరిగా చూడలేకపోయాను." వాపోయాడు.

"నీలో నాకు మార్పు కనిపిస్తోంది జీవితంలో ఎప్పుడు తప్పు చేయకూడదు తప్పు చేస్తే మనశ్శాంతి దూరమవుతుందని మా నాన్న చెబుతుంటారు. అందుకే నేను జాగ్రత్తగా ఉంటాను." అన్నాడు వెంకటేష్!

## గోరు కన్నా చిన్నవైన చిట్టి కప్పలు..



కేరళ, తమిళనాడులో విస్తరించిన పశ్చిమ కనుమల్లో ఏడు రకాల అరుదైన చిట్టి కప్పలను ఢిల్లీ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు. ఇవి 12 నుంచి 16 మిల్లీమీటర్ల పొడవు మాత్రమే ఉన్నాయి. ఎంత చిన్నగా ఉన్నాయంటే వీటిలో కొన్ని గోరంత కూడా లేవు. " ఇవి చాలా చిన్నగా ఉండడం వల్ల ఇన్నాళ్లు ఎవరి కంటా పడలేదు. పైగా ఇవి రహస్యంగా జీవిస్తుంటాయి. రాత్రి పూటే బయటకు వస్తుంటాయి. చీకటి కప్పలుగా పిలిచే వీటిలో ఐదు రకాలు అంతరించి పోయే దశలో ఉన్నాయి" అని వర్సిటీ పరిశోధకురాలు సోనాలీ గార్గ్ చెప్పారు.